మంగళవారం ఉదయం కార్యాలయ వేళ ల్లో సైబర్ టవర్స్ నుంచి మైండ్ స్పేస్ వెళ్లే దారిలో విపరీతంగా ట్రాఫిక్ రద్దీ పెరిగి నెమ్మదిగా కదులుతున్న వాహనాలు

కారు ఢీకొని ఇద్దరి మృతి

కీసర, ఫిబ్రవరి 25; ఓ బైకును కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కీసర పోలీసుల కథనం ప్రకారం తార్నాక ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ (32), ఆయన తమ్ముడు మత్స్యగిరి (27), వారి అల్లుడు శ్రీను (17) కలిసి సోమవారం రాత్రి ద్విచక్ర వాహనం మీద కీసరలోని వారి బంధువుల ఇంటికి వచ్చారు. తిరిగి యాద్గార్‌పల్లి లో సర్వీస్ రోడ్డు మీదుగా ఇంటికి తిరిగి వెళుతున్నారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని చీర్యాల్ ప్రాంతంలోని సర్వీస్‌రోడ్డులో అతివేగంగా వస్తున్న కారు వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైకుపై ఉన్న ముగ్గురు ఒక్క సారిగా కిందపడిపోయారు. అందులో గూడురు చంద్రశేఖర్ అక్కడికక్కడే పడి మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తర లించారు. చికిత్స పొందుతూ రాత్రి దవాఖానలో మత్స్యగిరి మృతిచెందాడు. శ్రీను అనే వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చంద్రశేఖర్, మత్స్యగిరిలు (ఫైల్)

3 ఎమ్మెల్సీ స్థానాలు బీసీలవే

బీసీ సంక్షేమ సంఘం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 25: 2028లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీసీ నేత సీఎం అవుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ సంఘాల జేఏసీ, బీసీ మేధావుల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులుతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలోని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలన్నారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీసీలకే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నరేందర్ రెడ్డి ఓడిపోతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. నరేందర్ రెడ్డి ఓడిపోతాననే భయంతో ఓట్లను నోట్లతో కొనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడని విమర్శించారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు పంచిపెట్టారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి అవ కాశవాది అని, అతనికి వ్యాపారం తప్ప సేవా గుణం లేద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓటర్లు తమ ఓట్లు అమ్ము కునే స్థితిలో లేరని, ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమంగా బీసీ అభ్యర్థి ఎమ్మెల్సీ అవుతారని పేర్కొన్నారు. బీసీ రాజ్యా ధికారం కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేర బోతుందని, ఎమ్మెల్సీల గెలుపు 2028 ఎన్నికల్లో అధికారా నికి నాంది పలుకనుందని తెలిపారు. ఈ ఎన్నికలు 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, ఐదుశాతం ఉన్న అగ్రవ ర్ణాలకు మధ్య జరుగుతుందని, మొదటి ఓటు నుంచి చివరి ఓటు వరకు బీసీలకే వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన బీసీల బహిరంగ లేఖను బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేశ్, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేశ్‌తో కలిసి ఆవి ష్కరించారు.

లంచం ఇస్తేనే.. నాన్‌ట్రేసబుల్

ఒక్కో సర్టిఫికేట్‌కు 50వేల నుంచి 3 లక్షలు వసూలు

డూప్లికేట్ రిజిస్ట్రేషన్‌కు కీలకం కావడంతో

అవినీతి అధికారులకు కాసులు కురిపిస్తున్న ఎన్టీసీ

కొన్ని పోలీస్‌స్టేషన్‌లలో సాగుతున్న దందా

ఫిర్యాదుదారు అవసరాన్ని బట్టి లంచం నిర్ణయం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): విద్యుక్త, ఉపా ధికి, ఇల్లు, ఇంటి స్థలానికి సంబంధించి మనకు హక్కులను కల్పించి సాక్ష్యాలుగా నిలిచే చట్టబద్ధమైన డాక్యుమెంట్లు అత్యంత ప్రాధాన్యం. అటువంటి పత్రాల్లో ఏవైనా అనుకోకుండా కనబడ కుండా పోతే అప్పుడు మన పరిస్థితి అగమ్య గోచరంగా మారు తుంది. అటువంటి అయోమయ స్థితి నుంచి ఊరట కలిగించి పోగొ ట్టుకున్న పత్రాల స్థానంలో కొత్త ధ్రువ పత్రాలను అందించే ప్రక్రి యలో కీలకమైన భాగమే 'నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్'. ఫిర్యాదుదా రుడు ఇచ్చిన దరఖాస్తు మేరకు సంబంధిత పత్రాలను వెతికేందుకు పోలీసులు ప్రయత్నిస్తారు. నెలరోజులైనా దొరక్కపోతే... ఆ ధ్రువ పత్రం లేదా డాక్యుమెంట్ దొరకలేదంటూ పోలీసు విభాగం 'నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్(ఎన్టీసీ)' అందిస్తుంది. ఇప్పుడు అదే ఎన్టీసీ (ఆ స్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు) మహానగరంలోని పలు పోలీస్‌స్టేషన్‌లలో అధికారులకు కాసులు కురిపిస్తున్నది.

అత్యవసరమా.. అయితే రేటెక్కువే

నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ కోసం ఫిర్యాదు దారు పడే తపన, అతని అవసరాన్ని బట్టి పోలీసు అధికారులు ఎంత లంచం తీసు కోవాలో నిర్ణయిస్తున్నారు. ఎన్టీసీ ఇచ్చే విషయంలో గతంలో కంటే ఇప్పుడు నిబంధనలు కఠినతరంగా మారడం కూడా అదనపు వసూళ్లను నిర్ణయిస్తున్నది. ఫిర్యాదు దారు ఎన్నారై అయి ఉంటే అందులోనూ అతనికి అత్యవసరమైతే లంచం ధర పెరిగిపోతూ ఉంటుంది. ఆస్తికి సంబంధించిన పత్రాలు పోయినా, లేదా దొంగ తనం జరిగినా వెంటనే దగ్గర్లోని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐఆర్(ఫస్ట్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్) లేదా ఎన్‌సీఆర్ (నాన్ కాగ్నిజబుల్ రిపోర్ట్)ను ఫైల్ చేయాలి. అందుకు సంబంధించిన ఒక కాపీని భద్ర పరుచుకోవాలి. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత ఫిర్యాదుదా రుడు ఇచ్చిన వివరాల మేరకు పోలీసులు ఆ పత్రాలను కనిపెట్టేం దుకు ప్రయత్నిస్తారు. పత్రాలు లభించకపోతే నెలరోజుల సమయం తర్వాత నాన్‌ట్రేసబుల్ సర్టిఫికెట్ ఇస్తారు. ఎన్‌టీసీ వాస్త వంగా జరిగిన నష్టాన్ని తెలుపుతుంది. డూప్లికేట్ ఆస్తి పత్రాలను పొందడానికి కావలసిన కీలకపత్రమిది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత దీనికి సంబంధించిన నోటీసును కనీసం రెండు పత్రికల్లో వచ్చేట్లు చూసుకోవాలి. నాన్‌ట్రేసబుల్ సర్టిఫికెట్ అనేది రిజిస్ట్రేషన్ పత్రాలు డూప్లికేట్‌వి తీసుకోవడంలో చాలా ముఖ్యమైనవి కావ డంతో పోలీస్‌స్టేషన్లలో మొదట్లో చాలా వరకు విమర్శలు వచ్చేవి. ఆ తర్వాత ఎన్‌టీసీని ఇవ్వడం కఠినతరం చేసిన తర్వాత ఆ సర్టిఫి కెట్ డిమాండ్ చాలాపెరిగింది.

ఆ జోన్‌లో ఎన్టీసీలు ఎక్కువే

నగరంలోని ఓ జోన్‌లోని పోలీస్‌స్టేషన్ లో నెలకు 10 నుంచి 15 వరకు డాక్యుమెంట్స్ పోయాయంటూ ఫిర్యాదులు వస్తుం టాయి. ఇందులోనూ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ మిస్ అయినట్లుగా వచ్చే ఫిర్యాదులే ఎక్కువ. వీటికి సంబంధించినంతవరకు ఎఫ్ఐఆ ర్‌లు చేయడం, తర్వాత నాన్‌ట్రేసబుల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరు గుతున్నది. గతంలో ఇదే పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన సీఐ ఎంత పెద్ద పైరవీ వచ్చినా ఎన్టీసీ ఇవ్వకపోయేవారని ప్రస్తుతం పనిచేస్తున్న పోలీసులు చెప్పారు. అయితే ఆ తర్వాత వచ్చిన సీఐ మాత్రం తనకు ఉన్నతాధికారులతో ఉన్న సాన్నిహిత్యంతో పేపర్ ప్రకటన తర్వాత పూర్తిగా పకడ్బందీగా పనిచేసి ఆ తర్వాత నాన్‌ట్రేసబుల్ ఇస్తున్నారు. ఇందుకోసం ఫిర్యాదుదారుల అవసరాన్ని బట్టి 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అయితే మిగతా జోన్‌లలోని పోలీస్ స్టేషన్‌లలో కూడా ఇలాగే రహ స్యంగా దందా జరుగుతున్నదని తెలుస్తున్నదిత. ఇటీవల నగరశి వారులోని ఓ ప్రాంతంలో ఇచ్చిన నాన్‌ట్రేసబుల్ సర్టిఫికెట్ వ్యవ హారం ఆస్తులకు సంబంధించిన గొడవలో కీలకంగా మారడంతో సదరు సీఐకి మెమో ఇచ్చారు. ఆ తర్వాతకూడా రెండు మూడు ఘటనలు జరిగాయి. దీంతో పోలీసులు ఒకవైపు జాగ్రత్తపడుతూనే మరోవైపు హైరిస్క్ అంటూ ధర పెంచడం గమనార్హం.

పెళ్లయ్యి 20 ఏండ్లైనా పిల్లలు లేరని..

ఫుట్‌పాత్‌పై బాలుడి అపహరణ

24 గంటల్లోనే తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25: పెళ్లి చేసుకుని 20 ఏళ్లు అయ్యింది. పిల్లలు పుట్టడం లేదు. దీంతో తీవ్ర మానసిక వేదన చెందుతూ బాధపడుతున్న ఓ వ్యక్తి ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న 8 నెలల బాలు డిని కిడ్నాప్ చేశారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు 24 గంటల్లోనే బాలుడిని..తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్ మంగళవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కలివల గీత, రాధే కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. సనత్‌నగర్‌లోని ఫతేనగర్ శివాలయం రోడ్డులో వీధి పక్కనే ఉంటూ చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి 8 ఏండ్ల వయసున్న కుమారుడితో పాటు 8 నెలల వయసున్న శివం అనే పసిపాప కూడా ఉన్నారు. కాగా శనివారం (ఈనెల 22న) ఫతేనగర్ శివాలయం రోడ్డు వద్ద విపిన్ ఇండస్ట్రీస్ షట్టర్ ముందు రోడ్డు ఫుట్‌పాత్ పక్కన తల్లిదం డ్రులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి పడుకున్నారు. అదే రోజు రాత్రి 2.30 గంటలకు పసిబాలుడు శివం అపహరణకు గురయ్యాడు. మరుసటి రోజు ఆదివారం ఫిర్యాదు అందుకున్న సనత్‌నగర్ పోలీ సులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. బీహార్ రాష్ట్రం చాప్ర జిల్లాకు చెందిన సత్యనారాయణ రామ్ (43), మరో నిందితుడు సన్నికుమార్ పాండే (24)లను పోలీసులు నిందితులుగా గుర్తించారు. సత్యనారాయణ రామ్ తనకు పెళ్లై 20 ఏండ్లు కావస్తు న్నదని ఎన్ని ప్రయత్నాలు చేసినా పిల్లలు కాకపోవడంతో..తాను వచ్చిపోయే మార్గంలో పసిబాలుడిని గమనించి ఎత్తుకెళ్లానని విచా రణలో ఒప్పుకున్నాడు. అపహరించే సమయంలో పసివాడు ఏడ వకుండా ఉండేందుకు పాలడబ్బా ఇచ్చానని చెప్పాడు. కాగా పోలీ సులు తన కోసం వెతుకుతున్నారని తెలుసుకొని నిందితుడు ఇక్కడి నుండి పరారయ్యే క్రమంలో బాలుడిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. సురక్షితంగా బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి నింది తులను రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో బాలనగర్ ఏసీపీ హనుమంతరావు, సనత్ నగర్ సీఐ శ్రీనివాసులు తో పాటు కానిస్టేబుల్, సీసీఎస్ పోలీసులు ఉన్నారు.

గెలిచే అభ్యర్థులు ఉన్నా - టికెట్లు ఇవ్వకుండా

సామాజిక న్యాయం అంటే నమ్మేది ఎవరు?

ఎమ్మెల్యే ముఠా గోపాల్,

బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 25: రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో, గెలిచే బీసీ అభ్యర్థు లకు కాకుండా తన సామాజిక వర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ విద్యాసంస్థల అధిపతులకు, కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వడం సామాజిక న్యాయం ఎలా అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చెర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సూటిగా ప్రశ్నించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేం ద్రంలోతెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం, గంగపుత్ర విద్యావంతుల వేదిక సంయుక్తంగా నిర్వహించింది స్వర్గీయ ఎ.ఎల్. మల్లయ్య వర్ధంతి సభ జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రొ కె.మురళీ మనోహర్‌లు పాల్గొని, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదిత రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని . సమన్వయకర్తలుగా ఆయా సంఘాల అధ్యక్షులు గడప శ్రీహరి, ప్రొ సుదర్శన్‌రావు వ్యవహరించారు. ఆచార్య ఎం.భాగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ''''తెలంగాణలో ఆర్థిక, సామాజిక, కులసర్వే – బీసీ లపై ప్రభావం'''' అనే అంశంపై వకుళాభరణం ప్రసంగిస్తూ... రాష్ట్రంలో నిర్వహించిన కులసర్వేలో ప్రభుత్వం ఎలాంటి ప్రామా ణిక పద్ధతులు పాటించ లేదని ఆయన పేర్కొన్నారు. కులసర్వేకు సంబంధించిన ప్రశ్నావళిలో కూడా అనవసరమైన వివరాలు అడ గడం మూలంగా ప్రజలు వివరాలు ఇవ్వడానికి తిరస్కరించడంతో కులసర్వే సంపూర్ణంగా పూర్తి కాలేదని అన్నారు. ఇందుకు బాధ్యత ప్రభుత్వానిది కాదా? అని ఆయన ప్రశ్నించారు. గడిచిన 14 నెలల కాంగ్రెస్ పాలనలో బీసీలకు ఏమి చేసారు? అని ప్రశ్నిస్తే ఠక్కున సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం

సభలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, వకుళాభరణం

ఉందని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిబద్ధ తగా అవలంబిస్తున్న పద్ధతులేవీ కనిపించడం లేదని ఆయన పేర్కొ న్నారు. ఆచార్య కె.మురళీ మనోహర్ మాట్లాడుతూ బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు సాధికారికంగా ప్రశ్నించడానికి విద్యావంతులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎల్.మల్లయ్య అభిమానులు, వివిధ బిసి కులసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూత్రధారులను పట్టుకునేదెప్పుడో?

గంజాయి అక్రమ రవాణాలో

నిందితులందరూ ఇతర రాష్ట్రాల వారే

రవాణా చేస్తున్న వారిపైన మాత్రమే కేసులు

మూలాల వరకు వెళ్ల లేకపోతున్న పోలీసులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): నగరంలోకి వెల్లువలా సరఫరా అవుతున్న గంజాయి సరఫరా మూలాలను ఛేదించడంలో పోలీసు బృందం విఫలమవుతున్నదనే విమర్శలు వస్తున్నాయి. ఒడిశా, ఏపీల నుంచి గంజాయి మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, యూపీ, రాజస్థాన్.. ఇలా పలు రాష్ట్రాలకు హైదరాబాద్ మీదుగా గంజాయిని రవాణా చేస్తూ సరఫరా చేస్తున్న వారు పట్టు బడుతున్నారు. కానీ వీటి సరఫరాకు మూలాలను మాత్రం పోలీ సులు ఛేదించలేకపోతున్నారు. కేవలం రవాణా చేస్తున్నవారిపైనే కేసులు పెడుతుండడంతో స్మగ్లర్లు ఎప్పటికప్పుడు కొత్త ట్రాన్స్‌పో ర్టర్లను ఆశ్రయిస్తున్నారు. తమ దాకా పోలీసులు చేరుకోకపోవ డంతో స్మగ్లర్ల గంజాయి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయ లుగా కొనసాగుతున్నది.

శివారుల గుండా ఇతర రాష్ట్రాలకు..

ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి గంజాయి హైదరాబాద్ శివారు వరకు చేరుకుంటుంది. ఇక్కడి నుంచి మహారాష్ట్ర, గుజరాత్‌లకు అవే లారీలు గంజాయి తీసుకెళ్తాయి. శివారు ప్రాంతాలను అడ్డాగా చేసుకుంటూ అక్కడి నుంచి చిన్న మొత్తాలలో నగరంలోకి పంపి స్తున్నారు. తక్కువ మొత్తంలో గంజాయి కావాల్సిన వాళ్లు నేరుగా ఏపీకి వెళ్తూ కొనుగోలు చేస్తూ అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబ డుతున్నారు. అయితే గంజాయి అక్రమంగా రవాణా అవుతున్న దానితో పోలిస్తే ప్రస్తుతం పోలీసులకు పట్టుబడుతున్నది చాలా తక్కువ మొత్తమేనని చర్చ జరుగుతున్నది. గంజాయి ఉత్పత్తి దారు లను అడ్డుకోవాల్సిన రాష్ట్రాలు ఆ విషయంలో నిర్లిప్తంగా ఉండ డంతో రవాణా విచ్చలవిడిగా మన రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నది.

పట్టుబడితే..కొన్నాళ్లు ఆగి!

గంజాయిని పెద్ద ఎత్తున్న కొనుగోలు చేస్తున్న ముఠాలు, ఏపీ, ఒడిశా నుంచి గంజాయిని రవాణా చేసి తాము చెప్పిన చోట డంప్ చేయాలని ఆర్డర్ ఇస్తున్నారు. ఇలా ఒకో ట్రిప్పుకు రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు కూడా ఇస్తున్నారు. నాలుగైదు రాష్ట్రాలను దాటుతూ ఈ లారీలు, డీసీఎంలు, కార్లలో ఆయా రాష్ట్రాలకు వెళ్త న్నాయి. దీంతో మార్గమధ్యంలో ఆయా రాష్ట్రాల పోలీసుల నిఘాకు అప్పుడప్పుడు పట్టుబడుతున్నాయి. దీంతో కొనుగోలు చేసిన సూత్రధారులు తమ చిరునామాలను మార్చేస్తున్నారు. కొన్నాళ్లపాటు అక్రమ దందా జోలికి వెళ్లకుండా జాగ్రత్త పడుతు న్నారు. ఆరు నెలల వరకు గ్యాప్ ఇస్తూ, రవాణా చేసేందుకు మరో ముఠాతో చేతులు కలుపుతున్నారు. అయితే గంజాయి అక్రమ రవాణా పట్టుబడగానే ఇతర రాష్ట్రాలలో ఉన్న అమ్మేవారు, కొనే వారిని పోలీసులు ఆయా రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పట్టుకోగలిగితే చాల వరకు గంజాయి అక్రమాలు తగ్గు ముఖం పట్టే అవకాశాలుంటాయి.

నాయకులకు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : కేటీఆర్

ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అ న్నారు. మంగళవారం నాంపల్లి నియోజకవర్గం బీఆ ర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సీహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ తన పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఐటీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మాజీ హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం ఎల్లప్పుడూ కృషి చేయాలన్నారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 25

హయత్‌నగర్ ఠాణా తనిఖీ చేసిన సీపీ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): సిబ్బంది పని తీరు, సామాన్య ప్రజలకు పోలీసుల నుంచి అందుతున్న సేవలను తెలుసుకునేందుకు మంగళవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో రికార్డులను, రిసెప్షన్, పెట్రో లింగ్ స్టాఫ్‌కు సంబంధించిన విభాగాలను పనితీరు, సీసీటీవీల నిర్వహణను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అధికారులు ఎలా అప్రమత్తంగా ఉన్నారు? శాంతిభద్రతలు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలను స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్‌పై వేటు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): నార్త్ జోన్ పరిధిలోని మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్‌ను లాఅండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్థానంలో సైదయ్యను నియమించారు. సర్దార్ సింగ్‌పై పలు ఆరోపణలు రావడంతో పాటు మహంకాళి డివిజన్ పరిధిలో ఉన్న స్టేషన్ల నుంచి నెలవారీ డబ్బులు వసూలు చేస్తు న్నారంటూ వచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు స్పందిం చారు. ఈ మేరకు ఆయనను అడిషనల్ సీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. కాగా, గ్రేటర్ పరిధిలోని కొందరు ఏసీపీల వ్యవహారశైలి విమర్శలకు దారితీస్తోంది. తమ పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్ల నుంచి నెలవారీ మామూళ్లు అందకపోతే సిబ్బందికి చుక్కలు చూపిస్తున్నారంటూ కిందిస్థాయి సిబ్బంది చర్చించుకుంటు న్నారు. వారి నుంచి ఫోన్‌కాల్ వస్తున్నదంటేనే డివిజన్‌లో ఉన్న పోలీసులకు కాళ్లు వణుకుతున్నాయని మాట్లాడుకుంటున్నారు.

స్నేహితుడి కుమార్తెపై అఘాయిత్యం

వనపర్తిలో ఘటన.. మధురానగర్‌లో ఫిర్యాదు

వెంగళరావునగర్ , ఫిబ్రవరి 25: కన్నకూతురి లాంటి స్నేహితుడి బిడ్డపైనే ఓ కామాంధుడు కన్నేసి అఘాయిత్యం చేశాడు. వనపర్తి జిల్లాలో ఈ ఘటన జరిగితే బాధితురాలి తల్లి నగరంలోని మధురా నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును వనపర్తికి బదిలీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉండే యువతికి వనపర్తికి చెందిన వ్యక్తితో 2010లో వివాహమైంది. భర్తతో కలిసి వనపర్తిలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె(12) ఏడో తరగతి చదువుతున్నది. బాలిక తండ్రి స్నేహితు డైన ప్రశాంత్(30)తరచూ వనపర్తిలోని ఇంటికి వచ్చేవాడు. గతేడాది జూన్‌లో ఇంటికి వచ్చిన ప్రశాంత్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిం చడంతోపాటు ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరించేవాడు. దీంతో ఆ బాలిక ఎవరికీ చెప్పలేదు. కుమార్తె ప్రవర్తనను గమనించిన తల్లి ఆరా తీయగా విషయం చెప్పింది. ఈ విషయంపై స్నేహితుడిని అడిగేందుకు బాలిక తండ్రి ఆసక్తి చూపలేదు. తల్లి వనపర్తి నుంచి ఇటీవల పుట్టినిల్లైన రమ్యాత్‌నగర్‌కు వచ్చి..మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోక్సో చట్టం కింద పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ చేశారు.. కేసును తదుపరి దర్యాప్తు కోసం వనపర్తికి బదిలీ చేశారు.

డిగ్రీ విద్యార్థినితో అసభ్య ప్రవర్తన

కళాశాల సిబ్బందిని చితకబాదిన కుటుంబ సభ్యులు

ఉప్పర్ పల్లి వీఎంఎస్ డిగ్రీ కళాశాలలో ఘటన

బండ్లగూడ ఫిబ్రవరి 25: డిగ్రీ కాలేజీ విద్యార్థినితో కళాశాల సిబ్బంది ఒకరు అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో మంగళవారం చోటుచేసు కుంది. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు, స్థానికులు నింది తుడిని చితకబాదారు. వివరాలిలా ఉన్నాయి. ఉప్పర్‌పల్లిలోని పిల్లర్ నం.178 సమీపంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా వీఎంఎస్ డిగ్రీ కళాశాల ఉంది. ఇందులో సుధీర్ అనే వ్యక్తి సూపర్ వైజర్‌గా పని చేస్తున్నాడు. అయితే డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థి నితో సుధీర్ కొంతకాలంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో సదరు యువతి తన కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపింది. మంగళవారం బాధితురాలి కుటుంబసభ్యులు వీఎంఎస్ కళాశా లకు వచ్చి కాలేజీలోని సుధీర్‌ను చితకబాదారు. దీంతో వీఎంఎస్ కళాశాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కళాశాల యాజమాన్యంపై బాధితురాలి కుటుంబసభ్యులతోపాటు స్థానికులు మండిపడ్డారు. అనంతరం విద్యార్థితో అసభ్యంగా ప్రవర్తించిన సుధీర్ ను రాజేం ద్రనగర్ పోలీసులకు అప్పగించారు.

ఉద్యోగాలిప్పిస్తామంటూ మోసం..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25(నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా పలు కంపెనీలతోపాటు దుబాయ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసగిస్తున్న కేటుగాడిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్ కుమార్ అలియాస్ రోహన్ అనే వ్యక్తి ఢిల్లీలో కాల్‌సెంటర్ రన్ చేస్తూ నిరు ద్యోగులకు ఆన్‌లైన్‌లో గాలం వేస్తూ డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నాడని, అతనిపై దేశవ్యాప్తంగా ఐదు కేసులు ఉన్నాయని సైబ ర్‌క్రైమ్ పోలీసులు చెప్పారు. అంబర్‌పేటకు చెందిన బాధితుడు జాబ్ కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తుండగా ఓ వెబ్‌సైట్ కనిపించింది. అందులో రిజిస్టర్ చేసుకున్న బాధితుడికి ఓ కంపెనీలో హైదరాబాద్ బ్రాంచ్‌లో జాబ్ ఆఫర్ చేస్తున్నట్లు ఒక కాల్ వచ్చింది. నియామక ప్రక్రియ